

**మృత్యువును పసిగట్టే కాలిక్యులేటర్**
బ్రిటన్‌లో వినియోగానికి సిద్ధమవుతున్న హాస్పిటళ్లు
› 11


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 27.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 122 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline


ఏకాదశి

ఆదివారం, సూర్యోదయం: 6-13, సూర్యాస్తమయం: 5-47. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి పూర్తి. నక్షత్రం: మఖ పగలు 12-23 వరకు. వర్జ్యం: రాత్రి 9-24 నుంచి రాత్రి 11-12 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-19 నుంచి సాయంత్రం 5-45 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-13 నుంచి సాయంత్రం 4-59 వరకు. అమృతకాలం: ఉదయం 9-44 నుంచి ఉదయం 11-30 వరకు.



ఏక్ పోలీస్ కోసం వరంగల్ జిల్లా మామునూరు బెటాలియన్‌లో నిరసనకు దిగిన కానిస్టేబుళ్లు

# భగ్గుమన్న బెటాలియన్లు

- వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం రోడ్డెక్కిన కానిస్టేబుళ్లు
- ఏక్ పోలీస్ అమలు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
- ఎస్పీ అఖిల్‌మహాజన్ కాళ్లపై పడి విలపించిన కానిస్టేబుల్
- నల్లగొండలో సామూహిక సెలవులు పెట్టి నిరసనలు
- 28న యూనిఫాంలోనే సచివాలయం ముట్టడికి పిలుపు

## 39 మంది కానిస్టేబుళ్లపై సర్కారు వేటు

(నమస్తే తెలంగాణ, న్యూస్‌నెట్‌వర్క్): రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ బెటాలియన్ భైతాయించింది. విధుల పేరుతో వెట్టి నుంచి విముక్తి కల్పించాలని కోరుతూ కానిస్టేబుళ్లు ఆందోళన చేపట్టారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని కుటుంబసభ్యులతో కలిసి నిరసనలకు దిగారు. ప్రభుత్వం దిగిరాకపోతే యూనిఫాంలోనే సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని అన్నెపర్తి 12వ బెటాలియన్‌లో › 10వ పేజీలో

**నాడు** **ఏక్ పోలీస్ విధానం తెస్తాం**

గణేశ్, రంజాన్ పండుగలకు హైదరాబాద్ డ్యూటీ వేస్తే, రోడ్లమీద 10 -15 రోజులు స్నానాలు చేయక, డ్రాయర్లు కోసుకపోయి అగచాట్లు పడేది. నేను పోలీసోళ్ల కుటుంబం నుంచి వచ్చిన. పోలీసుల కష్టాలు నాకు తెలుసు. ఇంట్లో వారి భార్యాబిడ్డల బాధా తెలుసు. మేము అధికారంలోకి వస్తే ఏక్‌పోలీసు వ్యవస్థను తీసుకొస్తాం. మీ కష్టాలు తీరుస్తాం' - పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్

**ఆందోళనకు దిగితే కఠిన చర్యలు** **నేడు**

యూనిఫామ్ సిబ్బంది క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించడం, ఆందోళనలు నిర్వహించడం తీవ్రమైన విషయం. పోలీస్ ఫోర్స్ యాక్ట్, పోలీసు యాక్ట్, పోలీసు మాన్యువల్ ప్రకారం చట్టపరమైన, పరిపాలనాపరమైన కఠిన చర్యలు ఉంటాయి. - డీజీపీ జితేందర్



## పోలీసుల ఆందోళన ప్రభుత్వ వైఫల్యమే

- ప్రభుత్వం, డీజీపీ పట్టించుకోకే సచివాలయం ముట్టడి
- స్వతంత్ర భారతంలో ఎన్నడూ ఈ ఘోరం చూడలేదు
- తక్షణమే ప్రభుత్వం పిలిపించి చర్చించి పరిష్కరించాలి
- పోలీసుల భార్యల ఆందోళనకు బీఆర్ఎస్ సంఘీభావం

ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవి › 10



మూసాపేట సర్కిల్ పరిధిలోని బాలాజీనగర్ కాలనీ హెచ్ఐజీ-53లో తాళం వేసి ఉన్న ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేయడంతో దెబ్బతిన్న ఫర్నిచర్

# మా ఇల్లు గోవిందా!

## తిరుపతికి వెళ్లి వచ్చేలోగా అధికారులు కూల్చేశారు

- ఫ్రిడ్జ్, సోఫాతోపాటు ఇతర సామగ్రి ధ్వంసం చేశారు
- మూసాపేటలో కూల్చివేతల బాధితుడి ఆవేదన
- నోటీస్ ఇవ్వకుండానే నేరుగా నిర్మాణం కూల్చివేత

**మూసీ తీరంలో ఆగని కూల్చివేతలు**
**మూసారాంబాగ్‌లో 25 ఇండ్లు నేలమట్టం**

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 26 : దైవ దర్శనం కోసమని ఇంటికి తాళం వేసి ఓ కుటుంబమంతా తిరుపతికి వెళ్తే, అది అక్రమ నిర్మాణమంటూ జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు. కనీసం యజమానులకు సమాచారం కూడా ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా ధ్వంసం చేశారు. ఈ ఘటన కూకట్‌పల్లిలో సంచలనంగా మారింది. మూసాపేట సర్కిల్ పరిధిలోని బాలాజీనగర్ డివిజన్, బాలాజీనగర్ కాలనీ హెచ్ఐజీ-53లో కటిక నిరుపమారాణి 268 గజాల స్థలంలో ఇంటిని నిర్మించారు. ఈ నిర్మాణం కోసం 2022లో జీహెచ్ఎంసీ ఆఫీస్‌లో.. స్టిల్‌ప్లస్-3కి అనుమతి తీసుకొని అదనంగా మరో రెండు అంతస్థులు నిర్మించారు. 8 నెలల క్రితం నిర్మాణం › 3వ పేజీలో



- హైడ్రా పేదల ఇండ్లు కూల్చలేదు: పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ › 2
- రెవెన్యూ క్లియరెన్స్ ఉంటేనే హెచ్ఎండీఏ బిల్డింగ్ పర్మిషన్
- మూసీ నిర్వాసితులకు అక్కడే టవర్స్ నిర్మిస్తాం: డిప్యూటీ సీఎం
- మేం కూల్చేస్తాం.. శిథిలాలను ఓనరే తరలించాలి: రంగనాథ్
- రంగారెడ్డిలో నెలాఖరులో కూల్చివేతలకు అధికారుల చర్యలు

# పంచాయతీకి ఉరి!


## అధికారాలన్నీ 'అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ'కి

- పంచాయతీల అధికారాలు, ఆదాయానికి కత్తెర
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర పురపాలక శాఖ
- ప్రజలపై భారీగా పెరగనున్న పన్నుల భారం
- ఖజానా నింపుకొనేందుకు ప్రజల జేబులు గుల్ల

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): గ్రామ పంచాయతీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టింది. గద్దెనెక్కినప్పటి నుంచి పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా కడుపు మాడ్చుతున్న ప్రభుత్వం.. ఇప్పుడు ఏకంగా ఉరి వేస్తున్నది. జిల్లా మొత్తాన్ని 'అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పట్టణాభివృద్ధి సంస్థ)'ల కిందికి తీసుకొస్తూ తాజాగా పురపాలకశాఖ ఉత్తర్వులు జారీచేసింది. తద్వారా పంచాయతీల అధికారాలకు కత్తెర వేయడంతోపాటు.. ఆదాయానికి గండి కొడుతున్నది. అసలే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న గ్రామ పంచాయతీలకు ప్రభుత్వ నిర్ణయం పిడుగుపాటుగా మారనున్నది. మరోవైపు ప్రభుత్వ నిర్ణయంతో ప్రజలపై భారీగా పన్నుల భారం పెరగనున్నది. అంతిమంగా సర్కారు తన ఖజానా నింపుకొనేందుకు ప్రజల జేబులు గుల్ల చేసేందుకు సిద్ధమైంది.

### ఆదాయం.. అధికారాలకు కత్తెర

గ్రామ పంచాయతీల ప్రధాన ఆదాయ వనరుల్లో 'అనుమతులు' కూడా ఒకటి. లేఔట్లు, వెంచర్లు, భవన నిర్మాణాలకు పంచాయతీలు అనుమతులు ఇస్తుంటాయి. ఈ క్రమంలో చదరపు గజాలు, చదరపు అడుగుల లెక్కన ఫీజులు వసూలు చేస్తాయి. తద్వారా పంచాయతీలకు ఆదాయం వస్తుంది. ఇప్పుడు ఈ ఆదాయానికి ప్రభుత్వం గండి కొడుతున్నది. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి వెళ్తే అనుమతుల అధికారం మొత్తం దానికే ఉంటుంది. తద్వారా పంచాయతీలకు రావాల్సిన ఆదాయం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది. పంచాయతీల ఫీజులతో పోల్చితే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల్లో ఫీజులు నాలుగైదు రెట్లు ఎక్కువగా ఉంటాయి. దీంతో పంచాయతీల్లో తక్కువ ఫీజులతో అయిపోయే పనులకు ఇప్పుడు ప్రజలు భారీగా చెల్లించుకోవాల్సి › 12వ పేజీలో



కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీపీ దయాకర్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి స్వాగతిస్తున్న కేటీఆర్

# సీఎం ఇలాకా నుంచే తిరుగుబాటు

- కాంగ్రెస్‌ను తరుముతున్న ఫార్మా రైతులు
- తెలంగాణలో మళ్లీ ఉద్యమకాలపు దృశ్యాలు
- దండుపాళ్యం ముఠాలా సీఎం సోదరులు
- అన్ని వర్గాలపై కాంగ్రెస్ సర్కార్ అమానుషం
- అప్పుడూ ఇప్పుడూ ప్రజల ప్రత్యర్థి కాంగ్రెస్సే
- ఏనాడైనా ప్రజల పక్షాన నిలబడింది బీఆర్ఎస్సే
- విద్యుత్తు చార్జీల పెంపుపై ఉన్న శ్రద్ధ గాంధీ దవాఖానలో మంచినీళ్లపై లేదా?: కేటీఆర్
- బీఆర్ఎస్‌లో చేరిన కొడంగల్ కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి › 7







- సర్కారు దీపావళి కానుక

# ఉద్యోగులకు ఒక డీఏ!

- 317 జీవోలో స్పౌజ్, హెల్త్, మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్లు
- కేంద్రానికి 76.4 కి.మీ. హైదరాబాద్ మెట్రో డీపీఆర్
- నవంబర్ నెలాఖరులోగా కులగణన సర్వే పూర్తి
- గిరిజన యూనివర్సిటీకి 211 ఎకరాల స్థలం
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీకి గచ్చిబౌలి స్టేడియం
- స్కిల్ యూనివర్సిటీకి అనుబంధంగా 3 ఐటీఐలు
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు
- ఉస్మానియాకు గోషామహల్ పోలీస్ గ్రౌండ్
- రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయాలు › 13




- 100 విమానాలతో విరుచుకుపడ్డ ఇజ్రాయెల్ సేన
- క్షిపణి కేంద్రాలు, సైనిక స్థావరాలు లక్ష్యంగా దాడి
- నలుగురు మృతి.. భారీ మూల్యం తప్పదన్న ఇరాన్ › 11



## అక్రమాస్తులు కాపాడుకునేందుకే కాంగ్రెస్‌లో చేరుతున్నారు

- వారికి నామినేటెడ్ పోస్టులపై ఏ హామీ ఇవ్వలేదు
- గంగారెడ్డి హత్యపై నిష్పక్షపాత విచారణ జరగాలి
- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్
- ఫిరాయింపులతో క్యాడర్ ఆత్మస్థైర్యం కోల్పోయింది
- కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదన › 14



## రైతును కొట్టిన ఏఎస్సై

**ఫోన్‌చేస్తే లిఫ్ట్ చేయలేదని దౌర్జన్యం** › 12